
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
SK1 one NEWS HD
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 73 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | బుధవారం 03-06-2026

## ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా
# నిలబెట్టాలన్నదే నా కల
### 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాం

- రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం


- 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి

హైదరాబాద్: ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, మిగతా 2 లో



## తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే
### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన చంద్రబాబు

- రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలన్న చంద్రబాబు

అమరావతి: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ, మిగతా 2 లో

## హైదరాబాద్‌లో సభ.. జనసేనకు హైకోర్టులో చుక్కెదురు!



- హౌస్ మోషన్ పిటిషన్‌ను తిరస్కరించిన న్యాయస్థానం
- సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించనున్న పవన్ కల్యాణ్
- హైదరాబాద్‌లో సభను తీవ్రంగా వ్యతిరేకించిన పార్టీలు



## ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్న కవిత
- అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్
- డిమాండ్లను నెరవేర్చకపోతే భారీ ఉద్యమం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజైన ఆగస్టు 6వ తేదీ లోపు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై మిగతా 2 లో

## దేశంలోనే 32,000 టన్నుల పసిడి..
### ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం: ప్రధాని మోదీ పిలుపు





- ఇళ్లలో, ఆలయాల్లో ఉన్న బంగారాన్ని రీసైకిల్ చేయాలని ప్రధాని మోదీ పిలుపు
- బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం
- ఒక శాతం బంగారం రీసైకిల్ చేసినా దిగుమతులు 30% తగ్గుతాయని నిపుణుల అంచనా

# విద్రోహ శక్తుల నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం
### తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ కోసం 'కేసీఆర్ దళం' ఎల్లప్పుడూ ప్రజల గొంతుకగా నిలుస్తుంది

- 'అసమానతలు, అవమానాలు, అణిచివేతల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు జూన్ 2
- కేసీఆర్ నాయకత్వంలోనే పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి నాంది పడింది
- ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్: జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత, ఉద్యమ నాయకుడు మిగతా 2 లో

# విద్రోహ శక్తుల నుండి మన తెలంగాణను కాపాడుకుందాం
### జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే అద్భుతమైన రోజు అన్న కేటీఆర్

- తెలంగాణ ప్రగతి, ప్రజల సంక్షేమనే లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేసిందని వ్యాఖ్య
- తెలంగాణ అస్తిత్వానికి రక్షణ కవచంలా నిలబడిందన్న కేటీఆర్




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు మిగతా 2 లో

## భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ!: కేంద్రం కీలక అడ్వైజరీ
### అంతర్జాతీయ ప్రయాణికుల కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మార్గదర్శకాలు




- ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో అప్రమత్తత
- ఈ వైరస్‌కు టీకాలు లేకపోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన




## 'ఎస్ఐఆర్'ను సీరియస్ గా తీసుకోవాలి..
# గొడ్డలి పార్టీతో జాగ్రత్త

- ఎస్ఐఆర్‌ను నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ శ్రేణులకు చంద్రబాబు ఆదేశం
- చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలంటూ ప్రత్యర్థి పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు
- ఎస్ఐఆర్ ప్రక్రియలో మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో సమన్వయం ముఖ్యం అని సూచన

అమరావతి: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భవిష్యత్తులో నష్టపోతామని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు గట్టిగా దిశానిర్దేశం చేశారు. మిగతా 2 లో



## తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్.. పాత డిమాండ్‌ను కొత్తగా తెరపైకి తెచ్చిన విజయసాయిరెడ్డి

- తిరుపతి కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్
- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విజ్ఞప్తి
- 'బాలాజీ రైల్వే డివిజన్' ఏర్పాటు చేయాలన్నది పాత డిమాండ్ అని వెల్లడి
- ప్రస్తుతం తిరుపతి జిల్లా నాలుగు డివిజన్ల పరిధిలో ఉండటంతో సమస్యలు

## తెలంగాణలో పోటీ చేస్తాం..
# నేనే తిరుగుతా
### తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..

- తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..
- మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? : పవన్
- నాకు అధికారంపై ప్రేమ లేదు..
- బెదిరింపులకు లొంగే వాడిని కాదు..
- నిరూపణ అయితే స్వాధీనం చేసుకోండి..



హైదరాబాద్: "ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. మిగతా 2 లో

## "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి"..
## ధర్నాకు అనుమతి నిరాకరణపై
# మమతా బెనర్జీ ఫైర్!

- కోల్‌కతాలో ధర్నాకు పిలుపునిచ్చిన మమతా బెనర్జీ
- ధర్నాకు అనుమతి నిరాకరించిన పోలీసులు
- అనుమతి ఇవ్వకపోయినా ధర్నా నిర్వహిస్తామన్న మమత



పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో తాను చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు. మిగతా 2 లో

# విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రెడ్డి పోగుల విజయ్ కుమార్



**ప్యాపిలి జూన్ 02 (సీమ కిరణం న్యూస్):** విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రెడ్డి పోగుల విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు నిజంగా మాదిగలకు అందాలంటే విద్య ఒకటే ప్రధాన ఆయుధమని బలమైన ఆధారమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రెడ్డి పోగుల విజయ్ కుమార్ మాదిగ అన్నారు ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ ప్యాపిలి మండల అధ్యక్షుడు రెడ్డి పోగుల విజయకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కలిసి మండల పరిధిలోని చంద్ర పల్లి గ్రామంలో మంగళవారం ఉదయం గో టు విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రెడ్డి పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాలిటెక్నిక్ ,అగ్రికల్చర్, ఆర్టికల్చర్ డిప్లమో వంటి కోర్సులలో చేరి భవిష్యత్తును నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంబగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించాలి

## ఎంపిపి గోకుల్ లక్ష్మీ






**ప్యాపిలి జూన్ 02 (సీమ కిరణం న్యూస్) :**ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా కృషి చేయాలని ఎంపిపి గోకుల్ లక్ష్మి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గోకుల్ లక్ష్మీ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు దృష్టి సారించి మెరుగైన సేవలందించాలన్నారు. పంచాయతీల్లో వీధిదీపాలు సక్రమంగా వెలిగేలాగా, త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ ప్రభాకర్, డిప్యూటీ తహసిల్దార్, ఏవో వెంకటేశ్వర్లు,పిఆర్ ఏఈ ప్రభాకర్ రెడ్డి ఎఒ రాజేష, ఉద్యానవన శాఖ అధికారిని జి .కళ్యాణి, హౌసింగ్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఏపీ ఎం కృష్ణమూర్తి, ఏపీఓ రాజేంద్ర, ఆర్డబ్ల్యూఎస్ మనోహర్, మండల పరిషత్ కో- ఆప్షన్ సభ్యులు రసూల్ , ఎంపిటిసి సభ్యులు, సంబంధిత శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి చేయూతనిచ్చిన మిత్రబృందం



**వెల్దుర్తి, జూన్ 02, (సీమకిరణం న్యూస్) :**కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం గోవర్ధనగిరి లో జెడ్పీహెచ్ హై స్కూల్ 2005-06 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన షేక్ మాభాష అనారోగ్యంతో కొన్ని రోజులుగా బాధపడుతూ అకాల మృతిచెందడం ఆయన కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఈ విషయం తెలుసుకున్న అదే బ్యాచ్‌కు చెందిన క్లాస్‌మేట్స్ అందరూ కలిసి మానవత్వాన్ని చాటుతూ షేక్. మాభాష కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. "మేము మీకు తోడుగా ఉంటాం" అంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి .25,500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయ మొత్తాన్ని క్లాస్‌మేట్ కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎల్. బండ సమీర్ రెడ్డి చేతుల మీదుగా షేక్. మాభాష కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా క్లాస్‌మేట్స్ మాట్లాడుతూ షేక్.మా భాష మంచి మనసున్న వ్యక్తి అని, ఆయన మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి ఎప్పుడూ తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. 2005-06 బ్యాచ్‌కు చెందిన పలువురు స్నేహితులు, వి. మద్దిలేటి, యూ. దుర్గన్న, బి.మల్లి, కె.కేశవు రాజు, ఎం.సుబ్బారాయుడు వి.మహేష్ పాల్గొన్నారు.

# ఈ ఏడాది జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుదలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, (సీమకిరణం న్యూస్) జూన్ 02:-** ఈ ఏడాది జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుదలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మత్స్య శాఖ డిడి ని ఆదేశించారు .మంగళవారం సుంకేసుల డ్యాం వద్ద చేపల విత్తనోత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మత్స్యశాఖ చేపల విత్తనోత్పత్తి (సీడ్ ప్రొడక్షన్) కేంద్రాన్ని పరిశీలిస్తూ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి సామర్థ్యం, చేపల పెంపకానికి సంబంధించిన ఏర్పాట్ల గురించి మత్స్య శాఖ డిడి ని అడిగి తెలుసుకున్నారు. చేపల విత్తనోత్పత్తి (సీడ్ ప్రొడక్షన్) కేంద్రంలో చేపల విత్తనోత్పత్తి లక్ష్యాలు, ప్రస్తుత పరిస్థితులు, చేపల పెంపక చెరువులు, హ్యాచింగ్ పూల్స్, ఆర్‌సీసీ ట్యాంకుల పనితీరు తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది చేపల విత్తనోత్పత్తి లక్ష్యాలను గణనీయంగా పెంచిన నేపథ్యంలో లక్ష్య సాధనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మత్స్యశాఖ డిడి ని ఆదేశించారు. కేంద్ర పరిధిలోని చెరువులలో పేరుకుపోయిన పూడిక తొలగింపు (డీసిల్టింగ్), పొదలు, కలుపు మొక్కల తొలగింపు (జంగిల్ క్లియరెన్స్) పనులను చేపట్టాల్సిన అవసరాన్ని మత్స్య శాఖ డిడి కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళగా, సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసిసమర్పించాలని కలెక్టర్ మత్స్య శాఖ డిడి ని ఆదేశించారు..కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మత్స్య శాఖ డిడి రంగనాథ్ బాబు, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనపై అప్రమత్తంగా ఉండాలి





## ప్రతి ఓటునూ జాగ్రత్తగా పరిశీలించాలి

## పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

**వెల్దుర్తి, జూన్ 02 (సీమకిరణం న్యూస్):**ఓటరు జాబితా ప్రక్షాళనపై అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తెలిపారు. మంగళవారం వెల్దుర్తిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండలానికి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో జరుగుతున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ) కార్యక్రమాన్ని అత్యంత కీలకంగా తీసుకోవాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులు పూర్తి అప్రమత్తతతో పనిచేయకపోతే వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఓట్లు భారీగా తొలగిపోయే ప్రమాదం ఉందని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమం పేరుతో గ్రామాలు, పట్టణ వార్డుల్లో నెల రోజులపాటు ప్రక్రియ జరుగుతుందని, ఈ కీలక దశలో చిన్న నిర్లక్ష్యం జరిగినా పెద్ద నష్టం తప్పదని స్పష్టం చేశారు. ఇతర ప్రాంతాల్లో జరిగిన పరిణామాలను ఉదాహరణగా చూపుతూ, ప్రతి ఓటుపైనా ప్రత్యేక నిఘా అవసరమని పేర్కొన్నారు.బూత్ లెవల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా, నిరంతరంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించడం, తటస్థ ఓటర్లతో పాటు పార్టీ మద్దతుదారుల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకోవాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సర్వేను పర్యవేక్షించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఓటరు తొలగింపునకు సంబంధించిన ప్రతి క్లెయిమ్‌ను ఏమాత్రం అలసత్వం లేకుండా పరిశీలించాలన్నారు. అర్హులైన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత బూత్ లెవల్ ఏజెంట్లదేనని, చిన్న పొరపాటు కూడా పార్టీకి తీరని నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. ఈ అంశాన్ని అందరూ "యుద్ధ ప్రాతిపదికన" తీసుకుని పనిచేయాలని శ్రీదేవమ్మ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి దేశాయి సమీర్ కుమార్ రెడ్డి, ఆర్టీఏ విభాగం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరు వెంకటేష్ రెడ్డి, వైఎస్సార్ యూత్ విభాగం పత్తికొండ నియోజకవర్గం అధ్యక్షుడు నర్సింగ్ అశోక్ కుమార్ రెడ్డి, ముస్లిం మైనార్టీ మండల కన్వీనర్ గట్టు ఆరిఫ్, పుల్లగుమ్మి నాగార్జున రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, మాధవస్వామి, సుద్దపల్లె వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లోకి నీటి ప్రవాహం పెంపే లక్ష్యంగా

# కాలువలు శుభ్రపరిచే పనులు వేగవంతం చేయండి









## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, (సీమకిరణం న్యూస్) జూన్ 02:-** చెరువుల్లోకి నీటి ప్రవాహం పెంపే లక్ష్యంగా కాలువలు శుభ్రపరిచే పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జలధార జలహారతి కార్యక్రమం కింద కర్నూలు మండలం తొలిసాపురం గ్రామం చెరువుకు సంబంధించిన కాలువలో జేసీబీ తో చేపట్టిన పనులను, తొలిసాపురం గ్రామ చెరువులో ఉపాధి హామీ శ్రామికులతో చేయిస్తున్న పూడిక తీత పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువుల్లోకి వర్షపు నీరు సక్రమంగా చేరేలా కాలువల పూడికతీత పనులను వేగవంతంగా చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చెరువు కట్టపై పెరిగిన పిచ్చి చెట్లు, కంపలను కూడా తొలగించి చెరువు కట్టను పూర్తిగా కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం చెరువులోకి నీటిని తీసుకువచ్చే వంకలో పూడికతీత పనులు చేపట్టారని, ఇప్పటివరకు సుమారు 360 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన భాగాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 21 ఎంసీఎఫ్‌టీ (మిలియన్ క్యూబిక్ ఫీట్) సామర్థ్యం కలిగిన తొలిసాపురం చెరువులో వర్షపు నీరు పూర్తిస్థాయిలో నిల్వ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. చెరువు పనులు పూర్తయిన అనంతరం మరో ప్రధాన కాలువలో కూడా పూడికతీత, శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన పనుల ఫలితంగా వర్షాకాలంలో నీటి ప్రవాహం మెరుగుపడి చెరువులు నిండడంతో పాటు రైతులకు సాగునీటి లభ్యత పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.పూడికతీతతో భూగర్భ జలాల పెరుగుదలకు దోహదంఉపాధి శ్రామికులకు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, బాల్య వివాహాల నిర్మూలన, అక్షరాంధ్రపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరికలెక్టర్ చెరువును పరిశీలిస్తూ చెరువు పూడికతీత పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. చెరువులో ప్రస్తుతం చేపడుతున్న పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలిస్తూ ప్రస్తుతం తొలగించిన లోతును మరింత పెంచి, పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా చెరువు నుంచి తొలగించిన మట్టిని ఎక్కడపడితే అక్కడ వేయకుండా, చెరువు గట్టు వెంట వరుసగా, క్రమబద్ధంగా నిల్వ చేయాలని కలెక్టర్ సూచించారు. చెరువు గట్టు బలోపేతానికి ఉపయోగపడే విధంగా పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. చెరువుల పూడికతీతతో భూగర్భ జలాల పెరుగుదలకు దోహదం పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.. అనంతరం ఉపాధి హామీ శ్రామికులతో సమావేశమైన కలెక్టర్, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభానికి ముందుగా చేపట్టాల్సిన ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానంపై అవగాహన కల్పించారు. రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ వివరించారు. బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఆడ పిల్లలకు సరైన వయస్సులో పెళ్లి చేయాలని, బాల్యవివాహాలు చేయకూడదని కలెక్టర్ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అక్షరాంధ్ర" కార్యక్రమంపై కూడా కలెక్టర్ శ్రామికులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలని, నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ఇక్కడున్న నిరక్షరాస్యులుగా ఖచ్చితంగా అక్షరాంధ్ర కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తొలిసాపురం గ్రామ రైతులను పొలం పిలుస్తోంది కార్యక్రమానికి పిలిపించి ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి మరింత అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ రియాజ్ అహ్మద్, కర్నూలు రూరల్ తహశీల్దార్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని 15 వేల హెక్టార్లకు పెంచే విధంగా చర్యలు చేపట్టండి





## పండ్ల తోటలన్నింటినీ డ్రిప్ సేద్యం కిందకు తీసుకు వచ్చే విధంగా చర్యలు చేపట్టండి


## జిల్లాలో ఈ ఏడాది 10 వేల హెక్టార్లలో నిర్దేశించిన డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యాన్ని సాధించాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, (సీమకిరణం న్యూస్) జూన్ 02:-** జిల్లాలో ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని 15 వేల హెక్టార్లకు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం కర్నూలు మండలంలోని తొలిసాపురం గ్రామంలో గోవర్ధన్ రెడ్డి అనే రైతు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతు గోవర్ధన్ రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించి, అక్కడ అమలు చేస్తున్న డ్రిప్ ఇరిగేషన్ విధానం, అంతర పంటల సాగు వివరాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు... డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలోని వివిధ భాగాల వినియోగం, నిర్వహణపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్క్రీన్ ఫిల్టర్, వాల్వులు, హెడ్ కంట్రోల్ యూనిట్ (హెచ్‌సీయూ) వంటి పరికరాల ప్రాముఖ్యతతో పాటు, డ్రిప్ ద్వారా ఎరువుల పంపిణీ చేసే ఫెర్టిగేషన్ విధానంపై రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కాలానుగుణ పంటలతో పాటు దీర్ఘకాలిక పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా మామిడి, జామ, నిమ్మ తదితర దీర్ఘకాలిక తోటల పంటలన్నింటిలో డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి పొదుపుతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన రైతులకు విస్తృత అవగాహన కల్పించి ఎక్కువ మంది లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. గత ఏడాది జిల్లాలో 8,260 హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్‌ను అమలు చేశామని, ఈ ఏడాది 10,000 హెక్టార్లలో నిర్దేశించిన డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసులు, ఉద్యాన శాఖ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఏపీఎంఐపీ ఏపిడి ఫిరోజ్, కర్నూలు తహశీల్దార్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్లకు ఇప్పుడిదే బెస్ట్ ఆప్షన్.. ఈ బ్యాంకుల్లో 9.1 శాతం వడ్డీ.. రూ.5 లక్షలకు ఎంతొస్తుందంటే?




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గించిన క్రమంలో దిగ్గజ బ్యాంకులన్నీ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించేస్తున్నాయి. పెద్ద బ్యాంకుల్లో ప్రస్తుతం చాలా తక్కువ వడ్డీ వస్తోంది. ఇలాంటి తరుణంలో సీనియర్ సిటిజన్లకు ఉన్న ఏకైక మార్గం స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు. వాటిల్లో ఇప్పటికీ 9.10 శాతం వరకు వడ్డీ లభిస్తోంది. మరి ఏ బ్యాంకులో ఎంత? రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుంది? అనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం.దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గించింది. వరుసగా రెండు ద్వైమాసికాల్లో పాలసీ రేటును 50 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టింది. ఇది గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు తీసుకున్న వారికి భారం తగ్గిస్తుంది. అయితే, అదే సమయంలో బ్యాంకుల్లో డబ్బులు దాచుకునే వారికి ఆదాయాన్ని తగ్గించివేస్తుంది. ఎందుకుంటే బ్యాంకులు డిపాజిట్ల వడ్డీ రేట్లను సైతం కోత పెడుతున్నాయి. ఇప్పటికే దిగ్గజ బ్యాంకులన్నీ పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను తగ్గించాయి. మరిన్ని బ్యాంకులు అదే దారిలో నడుస్తున్నాయి. ఈ క్రమంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ కోరుకునే వారు, ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఉన్న ఏకైక మార్గం స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు.ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం కోరుకునే వారిలో సీనియర్ సిటిజన్లు ముందు వరుసలో ఉంటారు. వారంతా బ్యాంకుల్లో అధిక వడ్డీ ఇచ్చే డిపాజిట్ పథకాల్లో ఎఫ్‌డీ చేస్తుంటారు. అయితే, ఇప్పుడు బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తుండడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి. అయితే, ఇప్పటికీ పలు బ్యాంకులు గరిష్ఠ వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. ఎస్‌బీఐ, పీఎన్‌బీ, హెచ్‌డీఎఫ్‌సీ వంటి పెద్ద బ్యాంకులను మించి అధిక వడ్డీ ఇస్తున్నాయి. అందులో స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ముందున్నాయి. గరిష్ఠంగా 9.10 శాతం వడ్డీ ఇస్తున్నాయి. చాలా బ్యాంకుల్లో 3 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ పై గరిష్ఠ వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి.


### రూ.5 లక్షలు జమ చేస్తే ఏ బ్యాంకులో ఎంతొస్తుంది?

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రస్తుతం గరిష్ఠంగా 9.10 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. రూ.3 కోట్ల లోపు ఉండే రిటైల్ టర్మ్ డిపాజిట్లపై 3 ఏళ్ల టెన్యూర్ ద్వారా ఈ వడ్డీ రేటును ఇస్తోంది. దీని ప్రకారం ఒక సీనియర్ సిటిజన్ ఇందులో రూ.5 లక్షలు జమ చేశాడు అనుకుందాం. మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 6,36,000 వరకు అందుతాయి.ఇక నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సీనియర్లకు 9 శాతం వరకు వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేస్తే 3 ఏళ్ల తర్వాత చేతికి రూ. 6,34,595 వరకు అందుతాయి. అలాగే జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో గరిష్ఠ వడ్డీ రేటు 8.75 శాతంగా ఉంది. ఈ రెండు బ్యాంకుల్లో 3 ఏళ్ల కాలపరిమితిపై రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 6,30,800 వరకు అందుతాయి. ఇక యూనిటీ స్మాల్ ఫైన్స్ బ్యాంక్ 8.65 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. దీని ప్రకారం రూ.5 లక్షలపై అసలు, వడ్డీ కలిపి చేతికి రూ. 6,29,350 వరకు వస్తాయి. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది. దీని ప్రకారం చూస్తే రూ.5 లక్షలపై 3 ఏళ్ల తర్వాత చేతికి రూ. 6,23,350 వరకు అందుతాయి.

## ట్యాక్స్ పేయర్లూ.. దొరికితే జైలుకే.. వారిపై ఐటీ శాఖ గట్టి నిఘా, కీలక ఆదేశాలు!

ఆదాయపు పన్ను శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. టాప్ అడ్వాన్స్ ట్యాక్స్ పేయర్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని నిర్ణయించింది. ఎక్కువ మొత్తంలో ముందస్తు పన్ను చెల్లిస్తున్న వారిని దగ్గరుండి పర్యవేక్షించాలని ఐటీ విభాగానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఆదేశాలు జారీ చేసింది. ఇక బోగస్ క్లెయిమ్స్ చేస్తే కటకటాల పాలు కావాల్సి వస్తుంది చూసుకోండి.కొత్త ఆర్థిక సంవత్సరం మొదలైన క్రమంలో ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే వారు ఐటీ రిటర్నులు ఫైల్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. రూ. 10 వేలకు పైగా పన్ను చెల్లించే వారు అడ్వాన్స్‌గా ట్యాక్స్ కడుతుంటారు. వారంతో అదనపు పన్ను చెల్లింపులపై మినహాయింపులు, తగ్గింపులు కోరుతూ క్లెయిమ్స్ సమర్పించి తిరిగి పొందుతుంటారు. ఇందంతా ప్రతి సంవత్సరం సాధారణంగా జరిగే ప్రక్రియే. అయితే, ఆదాయపు పన్ను చట్టంలోని చిన్న చిన్న లొసుగులను ఆసరాగా చేసుకుని కొందరు బోగస్ క్లెయిమ్స్ చేస్తున్నట్లు ఐటీ విభాగం గుర్తించింది. అలాగే మినహాయింపులు, తగ్గింపు కోరుతూ నకిలీ క్లెయిమ్స్ చేసే వారిని గుర్తించే పనిలో పడింది. అలాంటి వారందరినీ గుర్తించాలని ఐటీ విభాగానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (%జదీఱ%) ఆదేశాలు జారీ చేసింది.అలాగే టాప్ అడ్వాన్స్ ట్యాక్స్ పేయర్లు అంటే ఎక్కువ మొత్తంలో ముందస్తుగా పన్నులు చెల్లిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వారిని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదాయపు పన్ను (ఐటీ) విభాగానికి సీబీడీటీ ఆదేశాలు జారీ చేసింది. అధిక మినహాయింపులు, తగ్గింపులు పొందేందుకు బోగస్ క్లెయిమ్స్ చేస్తే గుర్తించాలని తెలిపింది. నకిలీ క్లెయిమ్స్‌ను గుర్తించడం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లను పెంచే వ్యూహాన్ని అనుసరించాలని సూచించింది. నకిలీ క్లెయిమ్స్ చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. కొన్నిసార్లు జైలుకు సైతం వెళ్లాల్సి వస్తుందని గుర్తు చేసింది. మినహాయింపులు, తగ్గింపుల కోసం బోగస్ క్లెయిమ్స్ చేయొద్దని స్పష్టం చేసింది.ఈ ఆర్థిక సంవత్సరం 2025- 26 కోసం ఇటీవలే కేంద్ర కార్యాచరణ ప్రణాళిక (సీఏపీ)ని సీబీటీడీ ఇటీవలే విడుదల చేసింది. ఇది ఆదాయ సేకరణకు సంబంధించిన విభాగంలో కీలక పనితీరు ప్రాంతాలను నడిపించేందుకు మార్గదర్శకంగా పని చేస్తుందని పేర్కొంది. మరోవైపు.. ఫిబ్రవరిలో సమర్పించిన బడ్జెట్ అంచనాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక ఏడాదికి ప్రత్యక్ష పన్నుల విభాగం కింద ఐటీ విభాగానికి కేంద్రం రూ. 25.20 లక్షల కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇందులో రూ. 10.82 లక్షల కోట్లు కార్పొరేట్ పన్నులు ఉండగా.. రూ. 13.60 లక్షల కోట్లు కార్పొరేటేతర పన్ను (వ్యక్తిగత ఆదాయపు పన్ను వంటివి), రూ.78 వేల కోట్లు సెక్యూరిటీల ట్రాన్సాక్షన్ ట్యాక్స్ వంటివి ఉన్నాయి. 2024- 25లో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ. 22.37 లక్షల కోట్లుగా నిర్దేశించింది. అయితే, అది స్వల్పంగా తగ్గి రూ. 22.26 లక్షల కోట్లు వసూలైంది.

## ట్రంప్ రాకతో 'హైదరాబాద్ రియాల్టీ'కి కొత్త జోష్.. వేల కోట్ల పెట్టుబడి.. సిటీలోనే ఎత్తైన టవర్లు!



ప్రస్తుతం స్తబ్దుగా కొనసాగుతున్న హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్లో కొత్త జోష్ రానుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అంబానీలకు చెందిన కంపెనీలు స్థానిక మార్కెట్లోకి ప్రవేశిస్తున్నాయి. వారు నిర్మించబోయే టవర్లపై ప్రస్తుతం చర్చ కొనసాగుతోంది. హైదరాబాద్‌లోనే అత్యంత ఎత్తైన టవర్లను నిర్మించనున్నారని, వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతున్నట్లు సమాచారం. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ భారత్‌లోని పలు నగరాలకు విస్తరిస్తోంది. ఇప్పటికే ముంబై, పుణె, గుర్గావ్, కోల్‌కతా వంటి నగరాల్లో ట్రంప్ టవర్లను నిర్మించారు. ఈ క్రమంలోనే దక్షిణ భారత్‌లోకి అడుగు పెట్టేందుకు స్థానిక నిర్మాణ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటోంది. దక్షమాదిలో రూ.6-7 వేల కోట్లు పెట్టుబడి పెట్టాలని ట్రంప్ కంపెనీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకు తగినట్లుగానే హైదరాబాద్ లోని కోకాపేటలో ట్రంప్ టవర్ల నిర్మాణానికి స్థానిక సంస్థ ఐరా రియాల్టీతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంది.కోకాపేటలో ట్రంప్ టవర్లు నిర్మించేందుకు అనుమతుల కోసం దరఖాస్తు చేసినట్లు ఐరా రియాల్టీ తెలిపింది. రెండు వారాల్లో అనుమతి వచ్చే అవకాశం ఉందని, ఆ తర్వాత పూర్తి వివరాలు బహిర్గతం చేస్తామని కంపెనీ వర్గాల ద్వారా తెలిసింది. మొత్తం 63 అంతస్తుల్లో జంట టవర్లను నిర్మించనున్నారని, అవి నగరంలోనే అత్యంత ఎత్తైనా టవర్లుగా నిలవనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కోకాపేటలో అత్యంత ఎత్తైన భవనం 57 అంతస్తులతో ఉంది. ఇదే స్థాయిలో నిర్మించేలా మరిన్ని కంపెనీలు అనుమతుల కోసం దరఖాస్తు చేసినట్లు సమాచారం.మరోవైపు.. అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ సైతం హైదరాబాద్‌లోకి అడుగుపెట్టాలని భావిస్తున్నారుప. పశ్చిమ హైదరాబాద్‌లో వివాదాలు లేని భూమి కోసం అన్వేషిస్తున్నారట. భూమి కలిగిన స్థానిక రియల్ ఎస్టేట్ కంపెనీలతోనూ ఆయన చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## ఈ ఒక్క కార్డ్ ఉంటే.. నెలకు రూ.3 వేల పెన్షన్.. ఉచితంగా రూ.2 లక్షల బీమా సహా మరెన్నో..!




కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో చేరి కార్డు తీసుకుంటే నెలకు రూ. 3 వేల పెన్షన్, ఉచితంగా రూ. 2 లక్షల ప్రమాద బీమా సహా చాలా బెనిఫిట్స్ పొందవచ్చు. 18 నుంచి 40 సంవత్సరాలలోపు వారు ఇందులో చేరవచ్చు. ఇప్పటికే 30.42 కోట్ల మంది ఇందులో చేరినట్లు కేంద్రం తెలిపింది. మల్టిపుల్ బెనిఫిట్స్ అందిస్తోన్న ఈ కేంద్ర పథకం గురించిన పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.దేశంలోని అసంఘటిత రంగంలోని కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. అదే ఈ-శ్రమ్ కార్డు. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం ద్వారా అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు (రైతులు, గృహ నిర్మాణ, అడ్డా కూలీలు) ఉచితంగా రూ. 2 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నారు. 60 సంవత్సరాలు నిండిన తర్వాత నెలకి రూ. 3000 పెన్షన్ సైతం అందిస్తారు. పిల్లల విద్యా, వివాహానికి ఆర్థిక సాయం అందిస్తారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఉచిత హెల్త్ కేర్ వంటి సౌకర్యాలు ఈ-శ్రమ్ కార్డు ద్వారా అందిస్తోంది కేంద్రం.దేశ వ్యాప్తంగా అసంఘటిత రంగంలోని కార్మికుల సెంట్రలైజ్డ్ డేటా బేస్ రూపొందించేందుకు ఈ-శ్రమ్ పోర్టల్ ప్రారంభించింది కేంద్రం. అర్హత కలిగిన లబ్దిదారుల్ని గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చేయడమే ఈ పోర్టల్ ముఖ్య ఉద్దేశం. ఉచిత ప్రయోజనాలు పొందేందుకు కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో తమ ఆధార్ నంబర్ లింక్ చేయాలి. ఇప్పటికే దేశవ్యాప్తంగా 30.42 కోట్లకు పైగా అసంఘటిత రంగంలోని కార్మికులు రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.ఈ-శ్రమ్ పోర్టల్‌లో అత్యధికంగా ఉత్తర్ ప్రదేశ్ నుంచి 8.38 కోట్ల మంది రిజిస్టర్ చేసుకోగా.. బీహార్ నుంచి 2.98 కోట్ల మంది పేరు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత పశ్చిమ బెంగాల్ నుంచి 2.64 కోట్ల మంది, మధ్యప్రదేశ్ నుంచి 1.87 కోట్ల మంది, మహారాష్ట్ర నుంచి 1.77 కోట్ల మంది తమ పేరు నమోదు చేసుకున్నారు.

### ఈ-శ్రమ్ కార్డు ప్రయోజనాలు..


ఈ-శ్రమ్ కార్డు పొందిన కార్మికులు ఒకవేళ ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 2 లక్షలు బీమా సొమ్ము ఇస్తారు. ఇది పూర్తిగా ఉచితంగా ఉంటుంది. శాశ్వత వైకల్యానికి రూ. 1 లక్ష కవరేజ్ ఉంటుంది. అర్హత కలిగిన కార్మికులు పీఎం శ్రమ్ యోగి మాన్‌ధన్ పింఛన్ పథకం (%ూమీ%వీ%) కింద నెలకి రూ. 3000 పెన్షన్ ఇస్తారు. అర్హత గల కార్మికులు పీఎం ఆవాస్ యోజన పథకం కింద పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు రూ. 1.2 లక్షల ఆర్థిక స్థాయి ఇస్తారు. ఇది తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. కార్మికుల పిల్లల విద్యా, వివాహానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వస్తుంది.అర్హత కలిగిన వారికి పీఎం కౌశల్ వికాస్ యోజన ద్వారా నైపుణ్య శిక్షణ అందించి, నెలకి రూ. 8000 వరకు స్టైఫండ్ అందిస్తారు. అర్హత ఉన్న కార్మికులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5 లక్షల వరకు ఉచితంగా వైద్య సహాయం లభిస్తుంది. ఈ-శ్రమ్ కార్డు కోసం పేరు నమోదు చేసుకోవాలనుకునే వారి వయస్సు 18 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండాలి. అసంఘటిత రంగానికి చెందినవారై ఉండాలి. అంటే పీఎఫ్, %జూ×జ% ప్రయోజనాలు పొందేవారు అనర్హులు. ఇక ఈ-శ్రమ్ కార్డు కోసం నమోదు చేసుకోవాలనుకునే వారు ఈ-శ్రమ్ అధికారిక వెబ్ సైట్ %ష్ట్రజూం://వంష్ట్రతీఖఎ.స్త్రశీజ.ఱఅ/ఱఅసవఞఖఱఅ% లేదా ఉమాంగ్ యాప్ ద్వారా రిజిస్టర్ అవ్వవచ్చు.

## కళ్లు చెదిరే ఆఫర్ తెచ్చిన ఐటీ కంపెనీ.. మంచి ఛాన్స్.. మే 8వ తేదీ వరకే ఛాన్స్!



ప్రముఖ ఐటీ కంపెనీ ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ లిమిటెడ్ కళ్లు చెదిరే ఆఫర్ తెచ్చింది. కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ 2025 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికానికి గానూ ఒక్కో ఈక్విటీ షేరుకి ఏకంగా రూ. 265 డివిడెండ్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని మే 8, 2025 గా నిర్ణయించారు. ఆ వివరాలు తెలుసుకుందాం.ఐటీ సెక్టార్, మిడ్ క్యాప్ కేటగిరి కంపెనీ ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ లిమిటెడ్ కళ్లు చెదిరే ఆఫర్ తెచ్చింది. సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఇటీవలే సమావేశమై తమ షేర్ హోల్డర్లకు అదిరే శుభవార్త అందించారు. భారీ డివిడెండ్ ప్రకటించారు. 2025 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి గానూ ఈ డివిడెండ్ ప్రకటించారు. ఈ డివిడెండ్ రికార్డు తేదీని మే 8గా కంపెనీ నిర్ణయించింది. అంటే ఆలోపు ఈ కంపెనీ షేర్లు కొన్న వారికి డివిడెండ్ వస్తుంది. మరోవైపు గత ఏడాది కాలంలో ఈ కంపెనీ షేరు 11 శాతం లాభాన్ని అందించింది. డివిడెండ్, స్టాక్ పని తీరు గురించి తెలుసుకుందాం.కంపెనీ ఎక్స్చేంజ్ ఫైలింగ్ ప్రకారం.. ఏప్రిల్ 25వ తేదీన జరిగిన కంపెనీ బోర్డు సమావేశంలో 2025 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి గాను రూ. 5 ఫేస్ వ్యాల్యూ ఉన్న ఒక్కో ఈక్విటీ షేరుకి రూ. 265 మధ్యంతర డివిడెండ్ ఇచ్చేందుకు ఆమోదం లభించింది. ఈ డివిడెండ్ సంబంధించిన రికార్డు తేదీని మే 8, 2025గా కంపెనీ డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది. అర్హులైన వాటాదారుల ఖాతాల్లో ఈ డివిడెండ్ మే 17, 2025 రోజున చెల్లించనున్నట్లు కంపెనీ తెలిపింది.ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ లిమిటెడ్ మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం ఆర్థిక ఫలితాలను ఇటీవలే ప్రకటించింది. మార్చి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం ఇయర్ ఆన్ ఇయర్ ప్రాతిపదికన రూ. 1835.50 కోట్లుగా నమోదు చేసింది. అంతకు ముందు ఏడాది ఇదే త్రైమాసికంలోని లాభం రూ. 479.24 కోట్లతో పోలిస్తే ఏకంగా 283 శాతం పెరిగింది. డిసెంబర్ 31తో ముగిసిన మూడవ త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 6.35 శాతం లాభపడి రూ. 1289.50 కోట్లకు చేరింది.ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ షేరుకి బై రేటింగ్ ఇచ్చింది ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ ఛాయిస్ బ్రోకింగ్. ఈ కంపెనీ షేరుకి రూ. 9600 కొత్త టార్గెట్ ప్రైజ్ ఇచ్చింది. అయితే రూ. 8200 వద్ద స్టాప్ లాస్ సూచించింది. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్ గమనిస్తే.. ఒరాకిల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సాఫ్ట్ వేర్ షేరు ధర 0.26 శాతం నష్టంతో రూ. 8699 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 13,220, కనిష్ఠ ధర రూ. 7022.55 వద్ద ఉన్నాయి. గత వారం రోజుల్లో ఈ షేరు 1 శాతం లాభాన్ని ఇవ్వగా.. గత నెల రోజుల్లో 16 శాతం పెరిగింది. గత ఆరు నెలల్లో 20 శాతం నష్టపోయింది. గత ఏడాదిలో 11 శాతం లాభాన్ని ఇవ్వగా.. గత ఐదేళ్లలో 255 శాతం లాభాన్ని అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 75,540 కోట్ల వద్ద ఉంది.

## ఇప్పుడు హైదరాబాద్ లో ఏ ప్రాంతంలో.. ఇల్లు, భూమి కొంటే బెటర్? నిపుణుల సూచనలివే!




ఇప్పుడు హైదరాబాద్ నగరంలో ఏ ఏరియాలో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు పెట్టాలి? ఇళ్లు, భూములు కొంటే భవిష్యత్తులో మంచి రాబడులు ఉంటాయా? ప్రస్తుతం సిటీ స్థిరాస్తి మార్కెట్ ఎలా ఉంది? అనే వివరాలపై మార్కెట్ నిపుణుల సూచనలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. ఇక్కడ సొంతిల్లు ఉండాలని భావించే వారి సంఖ్య పెరుగుతోంది. అలాగే స్థిరాస్తి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారు. అయితే ప్రస్తుతం మార్కెట్ స్తబ్దుగా కొనసాగుతోంది. దీంతో చాలా మంది పెట్టుబడిదారుల్లో పలు సందేహాలు తలెత్తుతున్నాయి. నగర రియల్ ఎస్టేట్ మార్కెట్ పై హైడ్రా ప్రభావం ఇంకా ఉందా? రాబోయే రోజుల్లో మార్కెట్ ఎలా ఉండనుంది? నగరంలోని ఏ ప్రాంతంలో ఇళ్లు, భూములు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో మంచి రాబడులు అందుకోవచ్చు? అని అడుగుతున్నారు. అయితే, కొనుగోలు చేసేందుకు ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని చేజార్చుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు.స్థిరాస్తి రంగంలో హెచ్చుతగ్గులు ఉంటయి. కొన్నిసార్లు మార్కెట్ పడిపోయినా మరికొన్నిసార్లు 20-30 శాతం వరకు రాబడులు వస్తుంటాయి. కొండాపూర్‌లో 2004లో గజం ధర రూ.2 వేలుగా ఉంటే ఇప్పుడు అది రూ. 1లక్షకు చేరువైంది. కరోనా సమయంలో మార్కెట్ తగ్గినా ఆ తర్వాత వేగంగా కోలుకుంది. అప్పుడు కొనుగోలు చేసిన వారికి ఆ తర్వాత భారీ లాభాలు వచ్చాయి. అందుకే ఇప్పటికే ధరలు పెరిగిన చోట కాకుండా భవిష్యత్తు వృద్ధి ఉండే ప్రాంతాలను ఎంచుకోవాలంటున్నారూ మార్కెట్ నిపుణులు. సరైన చోట, సరైన డెవలప్‌ను ఎంచుకుని పెట్టుబడి పెట్టాలని, సంస్థ ట్రాక్ రికార్డ్ చూసి, అన్ని అనుమతులు వచ్చ ప్రాజెక్టుల్లోనే కొనాలంటున్నారు.హైడ్రాతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పై సానుకూల ప్రభావమే ఉందని, అక్రమ నిర్మాణాలను చేపట్టే వారికే ఇబ్బంది తప్ప మిగితా వారికి కాదంటున్నారు రియాల్టీ నిపుణులు. రీజనల్ రింగ్ రోడ్డు, మూసీ సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్‌లో ఇన్‌ఫ్రా కోసం బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించడం నగరాభివృద్ధికి దోహదపడుతుందంటున్నారు. బెంగళూరు వంటి నగరాల నుంచి హైదరాబాద్ వైపు గ్లోబల్ కేపబుల్ సెంటర్లు చూస్తున్నాయి. ఇక్కడ అద్దెలు తక్కువగా ఉన్నాయి. ఇవన్నీ నగరానికి కలిసి వస్తాయని, ఇప్పుడు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ధరలు పెరిగే అవకాశం ఉందని, దీంతో లాభాలు అందుకోవచ్చని సూచిస్తున్నారు. ఈ సమయంలో కొనకపోతే అవకాశం చేర్చుకున్నట్లేనంటున్నారు.

### ఈ ప్రాంతాల్లో కొంటే బెటర్..

పశ్చిమ హైదరాబాద్‌లో రద్దీ భారీగా పెరిగింది. అలాగే తూర్పు, పడమర, దక్షిణ ప్రాంతాల్లో భవిష్యత్తులో వృద్ధికి అవకాశాలు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. రూ.20-30 లక్షల ధరల్లో ఇళ్లు, స్థలాలు సరసమైన రేట్లలో ఫ్లాట్లు కొనాలంటే ఈ ప్రాంతాల్లోనే సాధ్యమవుతుంది. కరీనంగర్ మార్గం, బెంగళూరు జాతీయ రహదారి, శ్రీశైలం, సాగర్ రోడ్డు, విజయవాడ నేషనల్ హైవే వంటి ప్రాంతాల్లో రానున్న రోజుల్లో మరింత ప్రగతి సాధించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఆయా ప్రాంతాల్లో ధరలు తక్కువగా ఉన్నప్పుడు కొంటే రానున్న రోజుల్లో మంచి రాబడులు అందుకోవచ్చంటున్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com